క్లుప్తంగా

సత్ప్రవర్తన అలవర్చుకోండి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లిటౌన్: క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకొని సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. సోమవారం స్థానిక సబ్‌జైల్‌లో ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. బయటకు వెళ్లిన తర్వాత మహాత్ముని అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. అనంతరం జైల్‌లో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు, స్వీట్లు అందించారు. కార్యక్రమంలో సీఐ మోహన్‌బాబు, జైల్ సూపరింటిండెంట్ ఎస్.ప్రవీణ్, ఎస్సై శ్రావణ్‌కుమార్, న్యాయవాది నల్లగట్ల విజయ్‌కుమార్, కోర్టు సూపరింటెండెంట్ బి.రవి, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

సత్తుపల్లిటౌన్: వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరికీ ఉందని అటవీశాఖ ఉద్యోగులు పిలుపు నిచ్చారు. సోమవారం సత్తుపల్లిలో వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓలు ముత్యాలరావు, నాగుర్‌బీ, ఎం.రామకృష్ణ, ఎఫ్‌ఎస్‌ఓలు నర్సింహా, మధన్, మంగారావు, కృష్ణమూర్తి, పి.వెంకటేశ్వరరావు, శిల్ప, బీట్ ఆఫీసర్లు, అటవీశాఖ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీ నిలబెట్టుకోవాలి



యూనియన్ గుర్తింపు కార్డులు అందజేస్తున్న చలమాల విఠల్‌రావు

సత్తుపల్లి: భవన నిర్మాణ కార్మికులకు మేడే సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన హామీలను నిలబెట్టుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో సోమవారం జరిగిన సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ సభలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఖాజీరి శ్రీనివాసరావు జి.బాబు, వి.కృష్ణ, వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, ఆదినారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటం



మాట్లాడుతున్న లలిత

తల్లాడ: మహిళలకు సమాన హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలని ప్రగతి శీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు జి.లలిత అన్నారు. తల్లాడలో సోమవారం కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన కల్లూరు డివిజన్ సభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ.. పాలక వర్గాలు మహిళల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించడం, కనీస భద్రత లేకుండా పోతుందన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి.ఝాన్సీ, పీఓడబ్ల్యూ కల్లూరు డివిజన్ నాయకురాలు పరిమళ కృష్ణవేణి, దేవి, పుల్లమ్మ, వెంకటనరసమ్మ, లాలమ్మ, అలివేలు, లాల్‌మియా, వెంకటేశ్వర్లు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గెలిచేది కాంగ్రెస్ పార్టీయే



సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

కొణిజర్ల: రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గం నుంచి గెలవబోయేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాత్రమే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు అన్నారు. సోమవారం కొణిజర్ల శ్రీరామ కల్యాణ మండపంలో సూరంపల్లి రామారావు అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుని కాంగ్రెస్‌ను ఏది పడితే అది విమర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసూరి శ్రీనివాసరావు, గడల నరేంద్ర నాయుడు, రచ్చా రామకోటయ్య, పలువురు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని సోమవారం పలువురు నేతలు, అధికారులు వారికి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వీధుల్లో గాంధీ, శాస్త్రి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి ఘన నివాళులర్పించారు. కొన్ని చోట్ల కేక్ కట్ చేశారు. మహాత్ముడి సేవలు కొనియాడారు. గాంధీ చూపిన మార్గంలో నడుచుకోవాలని.. సత్యం, అహింస అలవర్చుకోవడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. - సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ప్రజాప్రతినిధులు



వైరా: మున్సిపాలిటీలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న చైర్మన్ జైపాల్, తదితరులు



సత్తుపల్లిరూరల్: 15వ బెటాలియన్‌లో గాంధీజీ, లాల్‌బహుదూర్‌శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన కమాండెంట్ పి.వెంకట్రాములు



ఎర్రుపాలెం: మీనవోలులో గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తల్లాడ: నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు



చింతకాని: అనంతసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



బోనకల్‌లో..



పెనుబల్లి: మండల పరిషత్ కార్యాలయంలో..



ముదిగొండలో..



సత్తుపల్లిరూరల్: గంగారం హైస్కూల్‌లో గాంధీ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న తాన్త ఈఎస్‌జీ డైరెక్టర్ మధుశ్రీ

ఆశా కార్యకర్తల నిరసనలు

గాంధీ విగ్రహాలకు వినతులు

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు ర్యాలీ నిర్వహించి గాంధీ, అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. పలుచోట్ల ఆశాల సమ్మెకు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



ఎర్రుపాలెంలో..



మధిర: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న ఆశా కార్యకర్తలు



చింతకాని: గాంధీ విగ్రహం వద్ద..



తల్లాడ: గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రంతో ఆశా వర్కర్లు

క్రీస్తు బోధనలు అనుసరణీయం..

సత్తుపల్లిరూరల్: ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎస్‌సీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంపాల్ అన్నారు. సత్తుపల్లిలోని మసీద్‌రోడ్ ఎఫ్‌ఎఫ్‌బి చర్చిలో సోమవారం ఎస్‌సీసీ ఆధ్వర్యంలో ఉమెన్స్ వింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీసీ నేషనల్ సెక్రటరి జనరల్ సిల్వయిర్ జయదీప్, రాష్ట్ర అధ్యక్షులు అలవాల కరుణాకర్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బి.భీములు, స్టేట్ జనరల్ సెక్రటరీ ఏసుదాను, కో-ఆర్డినేటర్ జేఎస్ దేవసహాయం, చిత్తలూరి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్, పింగళి సామేలు, సంగీతపాల్, వరప్రసాద్, రవికిరణ్, సుందర్‌రావు, కనకపూడి నాగార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌సీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యాంపాల్, తదితరులు

అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషిచేస్తున్నారని సర్పంచ్ కంచర్ల రమాదేవి, ఉప సర్పంచ్ ఏగోటి పెద్దిరాజు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని కాకర్లపల్లిలో డీఎంఎఫ్, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.8.92 కోట్లతో జరగనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, బహిరంగసభ నిర్వహించబడతాయని వారు తెలిపారు.

ఉసిరికాయలపల్లిలో.. గిరిజన క్రీడోత్సవాలు

కారేపల్లి: ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని వైరా డివిజన్ స్థాయి గిరిజన క్రీడోత్సవాలను మండలంలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించారు. సోమవారం వైరా ఏటీడీఓ జహీరుద్దీన్, స్థానిక సర్పంచ్ మాలోత్ మారు ఈ క్రీడలను ఘనంగా ప్రారంభించారు.

ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సామా నాయక్, పీడీ నెహ్రూ ల పర్యవేక్షణలో జరిగే క్రీడల్లో వైరా డివిజన్ పరిధిలోని 4 ఆశ్రమ బాలికల గురుకులాల నుంచి 108 మంది, 5 ఆశ్రమ బాలుర గురుకులాల నుంచి 115 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలిరోజు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో ఆటలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు.

బాలిక వైద్య ఖర్చులకు వితరణ



బియ్యం, నగదును అందజేస్తున్న స్థానికులు

కొణిజర్ల: మండలంలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన వేము రవి, రాణి దంపతుల కూతురు జెస్సీ ఇటీవల జ్వరంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆమెకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా.. విషయం తెలుసుకున్న స్థానిక యువత, డీవైఎఫ్‌ఐ, సీపీఎం నాయకులు రూ.70 వేలు విరాళాలు సేకరించి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేయగా.. స్థానిక రేషన్ డీలర్ నాగులుమీరా 25 కేజీల బియ్యం వితరణగా అందించారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నంబూరి, రైతులు

వేంసూరు: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.9 లక్షల కోట్లు నిధులు కేటాయించిదని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీని మంజూరు చేయడంపై.. హర్షం వ్యక్తం చేస్తూ.. మండలంలోని ఎర్రగుంటపాడులో బీజేపీ ఆధ్వర్యంలో పసుపు తోటలో పాలు పసుపులతో కలిసి మోదీ చిత్రపటానికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పర్సా రాంబాబు, భూక్యా రాములు, సత్యనారాయణ, సూరిబాబు, కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించాలి

తల్లాడ: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదినేని రమేష్ అన్నారు. తల్లాడలో సోమవారం సీపీఎం మండల కమిటీ సమావేశం కల్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల పన్నుల ద్వారా వచ్చిన డబ్బులతో ఇచ్చే సంక్షేమ పథకాలను పార్టీల రహితంగా అర్హులైన వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో భారత దేశ హరిత విప్లవ ప్రధాత ఎంఎస్ స్వామినాథన్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు తాతా బాస్కర్‌రావు, మాచర్ల భారతి, అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, పులి కృష్ణయ్య, చెన్నయ్య, నన్నేసాహెబ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాదినేని రమేష్

దళిత బంధు సంబురాలు

వేంసూరు: సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ జీఓ జారీ చేయడంతో.. హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని పలు గ్రామాల్లో కేసీఆర్, బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

జర్నలిస్టుల డిమాండ్లు పార్లమెంట్‌లో వినిపిస్తా..



వైరా : ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు



మధిర : గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రంతో జర్నలిస్టులు



పెనుబల్లి: గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

వైరా: జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యాన వైరాలో సోమవారం నిరసన తెలిపిన జర్నలిస్టులు, వినతిపత్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యే రాములునాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఎం.డీ.మోహినుద్దీన్, ఏపూరి రాజారావు, సూతకాని శ్రీకాంత్, దాసరి శ్రీనివాసరావు, మోట పోతుల బాబూరావు, నవీన్, రవీందర్, అతావుల్లా, శ్రీనివాసరావు, సుభాని, బుచ్చిరామారావు, బాబు, కృష్ణ, రాజు, నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర: మీడియా రంగాన్ని పరిరక్షించడంతో పాటు జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలనే డిమాండ్‌తో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యాన సోమవారం నిరసన తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ బాధ్యులు శ్రీరామోజు యోగేష్, మక్కెన నాగేశ్వరరావు, నాళ్ల శ్రీనివాసరావు, ముువ్వ రామకృష్ణ, పసుపులేటి శ్రీనివాసరావు, దుబాసి రాజేష్,అరుణ్, ఎడవల్లి శ్రీధర్, రాం గంగాధర్, సీతారాములు, అర్జున్, మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

వీయంబంజర్‌లో..

పెనుబల్లి: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ పెనుబల్లి మండల జర్నలిస్టులు సోమవారం వీయంబంజర్‌లోని గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రతాప్, కోటేశ్వరరావు, నాగప్రసాద్, రవికుమార్, సలీం, బాస్కర్, షబ్బీర్, మీరా, జనార్దన్, శ్రీనివాసరావు, కృష్ణ, కిరణ్, బాజీ, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 142 రద్దు చేయాలి

సత్తుపల్లిటౌన్: వైద్య, ఆరోగ్యశాఖలో మానవ వనరుల హేతుబద్ధీకరణ కోసం విడుదల చేసిన జీఓ నంబర్ 142 రద్దు చేయాలని కోరుతూ సోమవారం సత్తుపల్లి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.సీతారాం ఆధ్వర్యంలో స్థానిక గాంధీజీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ప్రమీలారాణి, పీహెచ్‌ఎన్ అన్నమ్మ, సూపర్‌వైజర్లు పి.నర్సింహారావు, మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఎం డాక్టర్ కె.సీతారాం

కొనసాగుతున్న భోజన కార్మికుల సమ్మె

సత్తుపల్లిరూరల్/పెనుబల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సత్తుపల్లిలో, పెనుబల్లిలో చేపట్టిన సమ్మె సోమవారం కూడా కొనసాగుతోంది. ఈ సందర్భంగా మధ్యాహ్న కార్మికులు ముఖానికి నల్ల వస్త్రాలు ధరించి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం అందించారు. పెనుబల్లిలో జరిగిన దీక్షకు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్, కమలాకర్, కృష్ణయ్య, వాణీపతిరావు, రాజుబాబు, కాంతయ్య, నరసింహారావు, హరి తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి యోబు, ఏఐటీయూసీ నాయకులు కె.బసవయ్య, రామారావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు మహాదేవ లక్ష్మి, సుందరమ్మ, రహిమున్నీసా, సునీత, రమణ, నాగమణి, వెంకటమ్మ, దేవి, సీత పాల్గొన్నారు.



పెనుబల్లి: కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కిష్టారం ఓసీలో పరిశుభ్రతపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పీఓ నర్సింహారావు

సత్తుపల్లిరూరల్: కిష్టారం ఓసీలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెన్ 3.0 కార్యక్రమాన్ని పీఓ ఎం.వి.నర్సింహారావు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతలపై అధికారులు, కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఓసీ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.రామకృష్ణ, బాబు, ఇంజనీర్లు వీరప్రసాద్, జగదీష్, యూనియన్ నాయకులు మురళీకృష్ణ, ప్రకాశం, అజమత్, సంక్షేమాధికారి విజయనందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్బన్‌పార్కులో స్వచ్ఛతా హీ సేవా..



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని నీలాద్రి అర్బన్‌పార్కులో స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎకోక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. పార్కులో శ్రమదానం చేసి వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిండ్ బాటిల్స్, గ్లాసులు, కవర్లు సేకరించి డస్ట్‌బిన్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పొనెం రామచంద్రరావు, క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె.విజయ్‌కుమార్, ఎం.రాంబాబు, పి.శ్రీనివాస్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయండి సారూ..

సత్తుపల్లి: మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం.. వర్షాలకు బురదమయంగా మారటంతో నడిచేందుకు అవస్థలు పడుతున్నాం.. మా వీధికి సీసీ రోడ్డు మంజూరు చేయండి సారూ.. అంటూ కాకర్లపల్లిలోని 8వ వార్డు వీధి వాసులు వాపోతున్నారు. వెంచర్‌రోడ్‌లో వర్షం పడితే నడిచేందుకు వీలు లేకుండా రోడ్డు అధ్వానంగా ఉంటుందని వీధి వాసులు వాపోతున్నారు. వెంచర్ నిర్వాహకులు రోడ్డు వేస్తారని.. పంచాయతీ అధికారులు చెపుతున్నారని.. వాళ్లే పోస్తారు మాకు సంబంధం లేదని వెంచర్ నిర్వాహకులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధిలో 12కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.



అధ్వానంగా కాకర్లపల్లిలోని పాకల ప్రసాద్ వీధి

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కారేపల్లి: గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన యూటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతులు లేక గరిజన విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. ఈ నెల 4న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తలపెట్టిన ఛలో గిరిజన సంక్షేమ భవన్ హైదరాబాద్ ముట్టడికి గిరిజన ఉపాధ్యాయులంతా తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, మంగీలాల్, కోశాధికారి గంగాధర్, ఉపాధ్యాయులు రాంబాబు, తార, పద్మ, నత్రాం, మాన్‌సింగ్, వీరన్న, నత్రాం, వెంకటేశ్వర్లు, నెహ్రూ, తులసీ దాస్, జయ, రమణి తదితరులు పాల్గొన్నారు.